క్లుప్తంగా

నేడు వారసంత వేలం

ముధోల్: మండల కేంద్రంలో 2024–25 సంవత్సరానికి గాను వారసంత నిర్వహణకు బుధవారం వేలం వేయనున్నట్లు మంగళవారం ఈవో ప్రసాద్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

లక్ష్మణచాంద: రైతులు మోతాదుకు మించి పంటలకు రసాయన ఎరువులు వాడొద్దని ఏవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో వరిపొలాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. తెగుళ్ల నివారణకు చర్యలు, వాతావరణంలో మార్పుల కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

విద్యా ప్రమాణాలు పెంచండి

సోన్: విద్యార్థుల్లో ప్రమాణాలు పెంచాలని సోన్ మండల నోడల్ అధికారి తొడిశెట్టి పరమేశ్వర్.. ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సాధన సర్వే పరీక్ష (న్యాస్)పై ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నవంబర్‌లో నిర్వహించే న్యాస్ పరీక్షకు విద్యార్థులను అన్నిఅంశాల్లో సన్నద్ధం చేయాలన్నారు.

ఆయుష్ వైద్య శిబిరం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని పెన్షనర్ల సంఘ భవనంలో పెన్షనర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మోకాళ్ల, నడుము, వెన్ను నొప్పులు, బీపీ, షుగర్, అలర్జీ, మలబద్ధకం, దగ్గు, దమ్ము తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి గంగాధర్ తెలిపారు. అనంతరం పెన్షనర్ల సంఘం నాయకులు వైద్యసిబ్బందిని ఘనంగా సన్మానించారు.

అసత్య ఆరోపణలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



ఎమ్మెల్యే బొజ్జుకు వినతిపత్రం ఇస్తున్న టీచర్లు

ఖానాపూర్: ఐసీడీఎస్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయని అసత్య ఆరోపణలుచ చేస్తూ.. అధికారులు, టీచర్ల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న కొందరు నాయకులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్, మామడ మండలాల అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

మహనీయులకు ఘన నివాళి

పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జయంతి, ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జు, నేతలు వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు పోటీలు

నిర్మల్ టౌన్: హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తెలిపారు. ఇదివరకే నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు నిర్వహించిన పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన ఎ.నిఖిత హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

బాసర: ప్రాణం పోయేవరకు ప్రజాసేవలోనే కొనసాగుతానని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 12 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, బీజేపీ మండలాధ్యక్షుడు కిశోర్ దేశాయ్, మాజీ జెడ్పీటీసీ సొండ్లి రమేశ్, రాజేశ్వర్, రమేశ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నబెల్లాల్‌లో కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న సీఐ సైదారావు

కడెం: యువత రాత్రి పది గంటల తర్వాత రోడ్లపై తిరగవద్దని.. పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఇళ్ల వద్ద తనిఖీలు నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణసాగర్‌రెడ్డి, శంకర్, సిబ్బంది ఉన్నారు.

జయశంకర్ సార్‌కు నివాళి

జిల్లాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైంసాలోని జయశంకర్ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, ఏఎస్పీ అవినాష్‌కుమార్, నిర్మల్‌లో మాజీ మంత్రి ఐకేరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు.. నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భైంసాలోని జయశంకర్‌కాలనీలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్



లోకేశ్వరం: మన్మద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో..



కుభీర్‌లో..



భైంసారూరల్ : దేగాంలో ఉపాధ్యాయుల నివాళి



నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్‌లో..



లక్ష్మణచాంద తహసీల్దార్ కార్యాలయంలో..



కడెంలో కాంగ్రెస్ నాయకులు



నిర్మల్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఐకేరెడ్డి



నిర్మల్‌లోని జయశంకర్‌చౌక్ వద్ద శ్రీహరిరావు



సోన్: న్యూవెల్మల్‌లో నివాళులర్పిస్తున్న ప్రజలు



ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో..



ముధోల్ బాలికల పాఠశాలలో..



పెంబిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నిర్మల్‌లోని టీయూటీఎఫ్ కార్యాలయంలో..

అడెల్లిలో పీపీ పూజలు

సారంగపూర్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ అమ్మవారిని మంగళవారం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సతీశ్ దర్శించుకుని పూజలు చేశారు. అంతకుముందు ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారిని ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు, అర్చకులు శ్రీనివాసశర్మ సత్కరించి తీర్థప్రసాదం అందజేశారు. ఎస్సై శ్రీకాంత్, జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

1930కు ఫిర్యాదు చేయండి

లక్ష్మణచాంద: సైబర్ మోసాల బారిన పడితే నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్సై సుమలత అన్నారు. మంగళవారం మండలంలోని మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అపరిచితులతో చాటింగ్ చేయొద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే 100కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగన్న ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ పనులు నిలిపే వరకు పోరాటం

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్–గుండంపల్లి గ్రామాల నడుమ నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం నిలిపేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటితో 16వ రోజుకు చేరాయి. నాయకులు, అధికారులు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు నిలిపివేసేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు, యువకులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

చామన్‌పెల్లిలో గద్దర్ వర్ధంతి

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి, పొట్టపెల్లి(కే) గ్రామాల్లో మంగళవారం గద్దర్ వర్ధంతి నిర్వహించారు. సుంకరి శ్రీనివాస్, ఏలేటి గంగారెడ్డి, మద్దెల ముత్తన్న, గోలి వినోద్, సాగర్, బొమ్మెన మధు, వివేక్, సుబ్బు, సంజయ్ పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యల పరిష్కారానికి కృషి

- నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి



సోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సోన్: రుణమాఫీ కాని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రుణమాఫీ కాని రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ కాని రైతుల వివరాలను స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో సోన్ మాజీ ఉపసర్పంచ్ రాము తండ్రి మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రావుల రాంనాథ్, సరికెల గంగన్న, జక్క రాజేశ్వర్, హరీశ్‌రెడ్డి, సందుగారి నవీన్, గంగారెడ్డి, సురేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గంలోని సోన్, నిర్మల్‌రూరల్, సారంగాపూర్, నర్సాపూర్, దిలావర్‌పూర్ మండలాలకు చెందిన 269 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

వైద్యాధికారులతో సమీక్ష..

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు చర్చించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో రాజేందర్, సూపరింటెండెంట్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కపోతాన్ని కాపాడారు..



స్తంభం ఎక్కుతున్న యువకులు



తలకిందులుగా వేలాడుతున్న పావురం

భైంసాటౌన్: పట్టణంలోని విద్యుత్ స్తంభంపై ఓ పావురం కాళ్లకు దారం చుట్టుకోవడంతో తలకిందులుగా వేలాడుతూ విలవిలలాడింది. గమనించిన పట్టణానికి చెందిన ఐక్యత సేవాసమితి సభ్యులు నిచ్చెన సాయంతో పావురం కాళ్లకున్న దారం తొలగించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. దీంతో అది ఎగిరిపోగా.. ఈవీడియో సామాజిక మాధ్యమంలో పోస్టు చేయడంతో వారిని అభినందిస్తున్నారు.

దస్తురాబాద్ యువకుడికి కృత్రిమ కాలు

- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు సూచన మేరకు అమర్చిన చిద్రాల చారిటబుల్ ట్రస్టు సభ్యులు
- వారికి రుణపడి ఉంటామన్న బాధిత కుటుంబం



కృత్రిమకాలు అమర్చుకున్న యువకుడితో కుటుంబసభ్యులు, చిద్రాల ట్రస్ట్ సభ్యులు

దస్తురాబాద్: మండల కేంద్రానికి చెందిన ఓ పేద కుటుంబానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. వివరాల్లోకి వెళ్తే.. దస్తురాబాద్‌కు చెందిన సిద్దం నాగచైతన్య (21) గతేడాది డిసెంబర్ 5న వారి ఇంటి వద్ద కోతులను తరుముతుండగా ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. పేద కుటుంబం కావడంతో పత్రికలు, సోషల్ మీడియా ద్వారా నాగచైతన్య పరిస్థితి తెలుసుకున్న దాతలు సాయం అందించారు. దీంతో నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందించారు. తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యులు ఎడుమకాలును మోకాలు వరకు తొలగించగా.. యువకుడు మంచానికే పరిమితమయ్యాడు. ఈ ఏడాది జనవరిలో నాగచైతన్యను కుటుంబసభ్యులు వైద్య పరీక్షల కోసం నిర్మల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఖానాపూర్‌లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ యువకుడి దీనస్థితిని చూసి చలించిపోయారు. వెంటనే ఆదిలాబాద్‌లోని చిద్రాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అనిల్‌కు ఫోన్ చేసి యువకుడి పరిస్థితి వివరించారు. కృత్రిమ కాలు అమర్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. మంగళవారం చిద్రాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగచైతన్యకు కృత్రిమకాలు అమర్చారు. ఎమ్మెల్యే బొజ్జు, చిద్రాల ట్రస్టు సభ్యులకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- కొనసాగుతున్న స్వచ్ఛదనం–పచ్చదనం



ఖానాపూర్: ఎర్వచింతల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ఖానాపూర్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మండలంలోని ఎర్వచింతల్, కోలాంగూడ గ్రామాల్లో మంగళవారం అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సమస్యలు పరిశీలించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. వారి వెంట ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులున్నారు.

భైంసారూరల్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వాలేగాంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. అనంతరం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్.. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఉపాధ్యాయులు, మున్సిపల్ మేనేజర్ గౌరీశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్, టీఎంసీ దత్తాత్రి, సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్(జి):మండల కేంద్రంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ డ్రమ్ములు, కుండలు, టైర్లలో నిల్వ నీటిని పారబోయించారు. పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు గంగామణి, అరుణ, సునీత పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మొక్కలు నాటారు. పాకాల రాంచందర్, అల్లోల గోవర్ధన్ రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగ్యస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్‌లోని భాగ్యనగర్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రత్యేకాధికారి మోహన్ సింగ్, తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్‌ఖాన్, ఏపీఎం వాణిశ్రీ, ఏపీవో ప్రమీల, ఎస్ఓ నవిత, టీఏ దినేష్, విక్రమ్‌రాజ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రాజేశ్వర్, నాయకులు కేశం రమేశ్, సురేశ్‌రెడ్డి, సిరాజ్, సీఈవో ఉదయ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాజూర జెడ్పీ ఉన్నత ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. హెచ్ఎం రాజేశ్వర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం, శంకర్‌సింగ్, చంద్రశేఖర్ రావు, రాజేశ్వర్ ఉన్నారు.

దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు బన్సపల్లి, కంజర్, సాంగ్వి, గుండంపల్లి తదితర గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దిలావర్‌పూర్‌లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీడీఓ అరుణారాణి, ఎంపీవో గోవర్ధన్, ఏపీఎం సులోచన, ఏపీఓ దివ్యారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని కోలూరు, కోలూరుతండా, మొగ్లి గ్రామాల్లో ఎంపీడీవో అబ్దుల్ సమద్ పర్యటించారు. కోలూరులో భగీరథ నీరు ఇంటింటికీ రావడం లేదని గ్రామస్తులు పేర్కొనగా సమస్య పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. కోలూరుతండాలో పంచాయతీ రికార్డులు పరిశీలించారు. మొగ్లిలో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనంలో కొందరు పశువులను కట్టేస్తున్నారని గ్రామస్తులు పేర్కొనగా.. వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ,గ్రామస్తులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

తల్లిపాలతోనే ఆరోగ్యం

మామడ: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని.. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల అన్నారు. మంగళవారం మండలంలోని నల్దుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

పాఠశాలలో నమూనా ఎన్నికలు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం

భైంసాటౌన్: విద్యార్థులు ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వేదం తపోవన్ పాఠశాలలో నమూనా పోలింగ్ నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాము, వెంగల్‌రావు, రవి ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

లోకేశ్వరం: నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సక్రియా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయపూర్‌కాండ్లీ, గొడిసెరా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

సీసీ కెమెరాలతో నేరాల కట్టడి

నర్సాపూర్ (జి): నేరాల కట్టడికి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాక్‌పల్లిలో సీసీ కెమెరాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్పందించిన గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్సై మాన్సింగ్, కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

పోస్టల్‌సేవలు వినియోగించుకోవాలి

దస్తురాబాద్: గ్రామీణ ప్రజలు పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని తపాలాశాఖ సబ్‌డివిజనల్ అధికారి సందీప్ యాదవ్ అన్నారు. మంగళవారం దస్తురాబాద్‌లో తపాలాశాఖ అందించే బీమా, పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. తపాలాలో రూ.399తో బీమా చేసిన కడెం మండలం కొత్తమద్దిపడగకు చెందిన జంగిలి తేజస్విని మూడు నెలల కిందట విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. ఆమె పేరిట మంజూరైన రూ.10లక్షల బీమా చెక్కును వారి కుటుంబీకులకు అందజేశారు. పోస్టల్ పేమెంట్ జిల్లా మేనేజర్ కల్యాణ్, షాజన్‌సింగ్, పవన్, బీపీఎంలు పాల్గొన్నారు.


నోటీసుల అందజేత

ఖానాపూర్: పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై లింబాద్రి కోరారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పలువురికి నోటీసులు అందజేశారు.

గోవులకు వైద్యం చేయించిన నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన రహదారులపై అనారోగ్యంతో బాధపడుతున్న ఆవులకు భజరంగ్ దల్ యువకులు వైద్యం చేయించారు. పెరిగిన ట్రాఫిక్‌తో ఆవులు ప్రమాదాల బారిన పడడంతోపాటు ప్లాస్టిక్ తిని అనారోగ్యానికి గురవుతున్నాయని అన్నారు. రోడ్లపైకి ఆవులు రాకుండా నియంత్రించాలని యువకులు కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

నిర్మల్‌రూరల్: జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని విజయ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం తెలిపారు. జిల్లాస్థాయి పరుగు పందెంలో ఎండీ రుమాన్ అలీ (100 మీటర్లు) ప్రథమ, కె.లాస్య (400 మీటర్లు) ద్వితీయ, ఎం. రామ్‌చరణ్ (100 మీటర్లు ,400 మీటర్లు) ద్వితీయస్థానం, జావలిన్ త్రోలో కె.రామ్‌చరణ్ (100 మీటర్లు) ప్రథమస్థానంలో నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, పీఈటీలు గిరిప్రసాద్, కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు.